

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి పీవీ రవిశేఖర్‌రెడ్డి



బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో పాల్గొన్న ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి



బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, బీజేపీ నాయకులు

# భక్తజన సంద్రంలా బల్కంపేట

### కన్నుల పండుగగా ఎల్లమ్మ కల్యాణం

**అమీర్‌పేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర ప్రజల ఆరాధ్యదైవం బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం మంగళవారం కమనీయంగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో బల్కంపేట పురవీధులన్నీ జనసంద్రంగా మారాయి. వీరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేర్వేరు బారికేడ్లను ఏర్పాటు చేశారు. పోచమ్మ దర్శనానికి, ఎల్లమ్మ దర్శనానికి వెళ్లే వారికి ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేశారు. దీంతో గతంలో కంటే ఈసారి భక్తులు ఆనందోత్సవాల మధ్య దర్శించుకున్నారు. బల్కంపేట పరిసరాల్లో 100కి పైగా అన్నప్రసాద వితరణ కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదానం చేశారు. అలాగే స్థానికులు పులిహోర ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్లను అందజేశారు. ఎల్లమ్మ తల్లికి జై అంటూ భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పసుపు బొట్టు బోనంతో క్యూలో నిలబడ్డారు. శివసత్తులు, ఒగ్గు కళాకారులు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసుకొని అమ్మవారి భక్తి సాగరంలో మునిగిపోయారు. శివసత్తులు చెర్నకోలలు చేతబూని అమ్మవారి పూనకంతో ఊగిపోయారు. మరోవైపు తెలంగాణ ఫేవరేట్ సంగీతం తీన్‌మార్ పాటల కోసం ప్రత్యేకంగా డీజేలను ఏర్పాటు చేసుకొని ధూం ధామ్ చేశారు.

**భారీ బందోబస్తు...**

పోలీస్ శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. పంజాగుట్ట ఏసీపీ తిరుపతన్న, పశ్చిమ మండల జోన్ పరిధిలోని 12 పోలీస్‌స్టేషన్లకు చెందిన 14 మంది ఇన్‌స్పెక్టర్లు, 36 మంది ఎస్‌ఐలు, 4 ప్లాటూన్ల ఏఆర్ కానిస్టేబుళ్లు, 2 ప్లాటూన్ల మహిళా కానిస్టేబుళ్లు, 19 మంది హోంగార్డులు, మఫ్టీలో మహిళా పోలీసులు, షీ టీమ్‌తో పర్యవేక్షించారు. వీరికి తోడు రద్దీ ప్రాంతాలు, కళ్యాణ మండపం పరిసరాల్లో 16 ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి స్థానికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిత్యం వీటి ఫుటేజీలను పరిశీలిస్తూ భక్తుల రద్దీని గమనిస్తూ సంబంధిత ఏరియాలో పనిచేస్తున్న సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో ఎప్పటికప్పుడు భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం ప్రతీ చోట కనిపించింది.

**సైడ్‌లైట్స్..**

- ఉదయం 4 గంటలకు ఆలయంలో అమ్మవారికి అర్చకులు తొలిపూజ నిర్వహించారు.
- ఉదయం 9.45 గంటలకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దంపతులు ఆలయానికి చేరుకున్నారు.
- నేలపైనే కూర్చొని కల్యాణాన్ని తిలకించిన మంత్రులు
- భక్తులతో నిండిపోయిన కల్యాణ ప్రాంగణం
- కల్యాణాన్ని వీక్షించేందుకు 4 ఎల్‌సీడీ స్ర్కీన్‌లు, ఒక భారీ డిజిటల్ స్ర్కీన్ ఏర్పాటు
- భారీ సైజు డీజేలు ఏర్పాటు చేసి తీన్‌మార్ పాటలతో చిందులేసిన భక్త జనం
- పసుపు బండారుతో నిండా మునిగిన శివసత్తులు
- ఉదయం నుంచి రాత్రి వరకు లక్షల్లో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు
- ఆలయ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు
- ఎటుచూసినా అన్నదాన కేంద్రాలు. లక్షలాది మంది భక్తులకు సాయంత్రం వరకు మజ్జిగ, మంచినీరు, స్వీట్లు, భోజనం పంపిణీ.

### ఎల్లమ్మ దీవెనలతో రాష్ట్రం సుభిక్షం : తలసాని



బల్కంపేట ఎల్లమ్మ తల్లి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. ఎల్లమ్మ కల్యాణానికి విచ్చేసిన ఆయనకు ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు అమ్మవారి కల్యాణాన్ని ఆలయం లోపల నిర్వహించే వారని, దీంతో కొందరికి మాత్రమే కల్యాణం వీక్షించే అవకాశం ఉండేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆలయం ముందు భారీ రేకుల షేడ్లను నిర్మించి వీటి కింద కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, కొలను బాల్ రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, లక్ష్మి, శ్రీలక్ష్మి, గోపీలాల్ చౌహాన్, కట్టా బలరాం, వనం శ్రీనివాస్, నారాయణరాజు, సురేందర్ తదతరులు పాల్గొన్నారు.



చేనేత ఉత్పత్తులను తిలకిస్తున్న సందర్శకులు

### ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన

**బంజారాహిల్స్, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రంగురంగుల కాటన్, సిల్క్, డిజైనరీ చీరలతో శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో పేరిట ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్ మహిళలను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా పటోలా, చెందేరి, పోచంపల్లి, వెంకటగిరి, గద్వాల, బెనారస్, కోల్‌కతా, ఉప్పాడ, ధర్మవరం చీరలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించాలనే సదుద్దేశంలో ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు జయేష్‌గుప్తా తెలిపారు. మొత్తం 70 స్టాళ్లను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

### నీలి సామాజిక భవన్ నిర్మించాలి

**బంజారాహిల్స్, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** నీలి సామాజికవర్గానికి ఆత్మగౌరవ భవన్ నిర్మించాలని నీలికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆడికి మల్లికార్జున్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. సంఘం ప్రతినిధులు మంగళవారం బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం ఉప్పల్ భగాయత్‌లో 10 గుంటల భూమిని కేటాయించిందని, భవన నిర్మాణం కోసం నిధులు ఇస్తామని ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని వివరించారు. మంత్రిని కలిసిన వారిలో నీలికుల సంఘం ఉపాధ్యక్షులు రమేష్, కోశాధికారి జి.వీరన్న, జాయింట్ సెక్రటరీ కె.సాయిరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.విజయ్ కుమార్, ఎన్.మల్లిఖార్జున్, శ్రీహరి ఉన్నారు.

### కేబీఆర్ పార్కులో వైద్యుల దినోత్సవం



వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ సిటీ, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** డాక్టర్స్ డే సందర్భంగా శ్రీ శ్రీ హోలిస్టిక్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కులో నిర్వహించారు. ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ వి.ఎస్.రామచంద్ర మాట్లాడుతూ వైద్యులు చూపించే మానవత్వం, నైపుణ్యం, సేవా దృక్పథం అభినందనీయమని, వారి సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. వైద్యులు మన జీవితాల్లో నిజమైన హీరోలు. వాళ్ల సేవకు మనం ఎప్పటికీ రుణపడి ఉంటామని నటుడు ప్రవీణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు చిత్రం బకాసురుడు బృందం సభ్యులు పాల్గొన్నారు.

### మెరుగైన వైద్యం కోసం వినతి

**బేగంపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం చేంగల్ గ్రామానికి చెందిన ప్యాట్ల సాయిబాబా(23) ఇటీవల సౌది అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రప్పించాలని ఆయన తల్లి ప్యాట్ల గంగు మంగళవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన సీఎం ప్రజావాణిలోని ప్రవాసి ప్రజావాణిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరిట వినతిపత్రం ఇచ్చారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు గంగు పేర్కొన్నారు.

### గద్దర్ అవార్డులను రద్దు చేయాలి

**పంజాగుట్ట, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం బాగానే ఉన్నప్పటికీ, గద్దర్ అవార్డుల కోసం సినిమాల ఎంపిక, కళాకారుల-సాంకేతిక నిపుణుల ఎంపిక చేసే విధానం పూర్తిగా నిబంధనల ఉల్లంఘనతో జరిగిందని, అరులైన వారికి అన్యాయం జరిగిందని తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన సమితి, వివిధ సంఘాల నాయకులు ఆరోపించారు. సమితి ఆధ్వర్యంలో సినీ దర్శకనిర్మాత తెలంగాణ ఉద్యమకారుడు సయ్యద్ రఫీ అధ్యక్షతన మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గద్దర్ అవార్డుల గందరగోళంపై చర్చ జరిగింది. సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి, ఉద్యమకారులు పృథ్వీరాజ్ యాదవ్, అరుణక్క, మహిపాల్ యాదవ్, పులి అమృత్, కోరె సాయిరాం, పరశురాజ్, సాయిని నరేందర్, తదితరులు మాట్లాడారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుసరించిన విధానం వల్ల యావత్తు తెలంగాణ సినీరంగం మొత్తం నిరాశచెందిందని అన్నారు. గద్దర్ పేరుతో ఒక సామాజిక చైతన్యపరిచే సినిమాకు లేదా ఒక పాటకు ప్రత్యేక అవార్డు ప్రకటిస్తే స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్మన్ అర్జున్‌యాదవ్

### వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా అర్జున్‌యాదవ్

**బంజారాహిల్స్, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వర భ్రమరాంబ మల్లిఖార్జున ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా సిపిరి అర్జున్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా 14 మంది ప్రమాణ స్వీకారం చేయగా, మంగళవారం చైర్మన్ ఎన్నిక జరిగింది. 10 మంది సభ్యులు హాజరై అర్జున్‌కు అనుకూలంగా ఓటు వేశారు. నలుగురు సభ్యులు ఎన్నికకు దూరంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ, సికింద్రాబాద్ ఇన్‌స్పెక్టర్ మధు, ధర్మకర్తలు ఉన్నం సుబ్బారావు, నర్సింగ్ యాదవ్, శరత్‌గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఫెట్సియా నూతన కార్యవర్గం

### 'ఫెట్సియా' పాలకమండలి బాధ్యతల స్వీకరణ

**బంజారాహిల్స్, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్(ఫెట్సియా) అధ్యక్షుడిగా ఎం.రాజ మహేందర్‌రెడ్డితో పాటు పాలకమండలి సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12లోని ఎమ్మెల్యే కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫెట్సియా ఉపాధ్యక్షులుగా బి.శివసాంబిరెడ్డి, కేఎల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ శంకర్, కోశాధికారిగా కే హరీష్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఎన్.గోకుల్ శ్రీధర్, పబ్బతి వెంకటరవికుమార్, ఎ.సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు 14 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాజమహేందర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.



విజయం సాధించిన జట్టు

### వర్సిటీ లీగ్ ఛాంపియన్ విద్యార్థులకు సత్కారం

**హైటెక్ సిటీ, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** వర్సిటీ లీగ్ ఛాంపియన్ ఫుట్‌బాల్ పోటీల్లో ఎక్సలెన్షియా విద్యార్థులు విజయం సాధించారు. పోటీల్లో 42 జట్లు పోటీపడగా, మాదాపూర్లోని ఎక్సలెన్షియా జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు వెంకట్, రఘు విద్యార్థులను సత్కరించారు. ప్రోత్సాహ బహుమతి రూ.50 వేలు ప్రకటించారు.



నేత్ర పరీక్షలు చేస్తున్న సిబ్బంది

### ఉచిత నేత్ర పరీక్ష, ఈఎన్‌టీ శిబిరం

**బోరబండ, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లో మంగళవారం ఉచిత నేత్ర పరీక్ష, ఈఎన్‌టీ శిబిరాన్ని నిర్వహించారు. నేత్ర పరీక్షలను వెస్ట్ మారేడుపల్లి పుష్పగిరి ఐ ఫౌండేషన్ వారు నిర్వహించగా, ఈఎన్‌టీ పరీక్షలను జూబ్లీహిల్స్ మా ఈఎన్‌టీ ఆస్పత్రి వారు నిర్వహించారు. దాదాపు 200 మందిని వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. కళ్లజోళ్లు అవసరమైన వారికి వారంలోగా అందిస్తామని తెలిపారు. అవసరమైన వారికి తమ ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేస్తామని వెల్లడించారు.

## పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**పంజాగుట్ట, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ జనసమితి (టీజేఎస్) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ గవర్నమెంట్ విమెన్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్ ఆర్.ఉమాదేవి అధ్యక్షతన సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆయనతోపాటు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, జాతీయ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జయభారతి, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ సుధాకర్, వివిధ సంఘాల నాయకులు రాజేందర్ బాబు, పుల్లయ్య, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు మాట్లాడారు. పెన్షనర్లకు తన మద్దతు ఉంటుందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తాను కూడా పెన్షనర్‌ను అని, ఇందులో భాగస్వామ్యం అవుతానని అన్నారు. తాను ఉపాధ్యాయుడిగా వీఆర్‌ఎస్ తీసుకున్నానని ఇప్పటి వరకూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఒక్క నెల పెన్షన్ మాత్రమే అందుకున్నానని తెలిపారు. యూనియన్‌లు పోరాటం చేయాలని, ఒక పార్టీకి, ప్రభుత్వానికి అనుబంధంగా ఉండొద్దన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందేలా హెల్త్ కార్డులు ఇవ్వాలని, డీఏ ఇవ్వాలని, మహిళా పెన్షనర్స్ సంఘం నాయకులకు ఈహెచ్‌ఎస్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని ఆర్.ఉమాదేవి డిమాండ్ చేశారు. సమావేశంలో పెన్షనర్ల జాతీయ, రాష్ట్ర సంఘాల నేతలు పాల్గొని మద్దతు తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జాతీయస్థాయి పోరాటం చేసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. అసోసియేషన్ నాయకులు కె. ధనలక్ష్మి, ఎస్.ఎం.ఎల్ నాగమాంబ, నాగమణిరెడ్డి, భాగ్యలక్ష్మి, జి.లక్ష్మి, డి.వరూధిని, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

## సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు



ఇందిరానగర్‌లో పాదయాత్ర చేస్తున్న అజారుద్దీన్

**బోరబండ, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** బస్తీల్లో కనీస వసతులు కల్పించడంతో పాటు సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎండీ అజారుద్దీన్ తెలిపారు. రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ ఇందిరానగర్‌లో కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డితో కలిసి మంగళవారం ఆయన బస్తీబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్తీలోని ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి ఇన్‌స్పెక్టర్ నరేష్, జీహెచ్‌ఎంసీ ఏఈఈ భరత్, స్ట్రీట్ లైట్ ఇన్‌చార్జి రాజేష్, ఎలక్ట్రికల్ ఏఈ రాజు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



శ్రీనగర్‌కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, కాలనీవాసులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు

- బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి

# ఈ కబరస్తాన్‌లో ఖననం చేసేదెలా?

- రహ్మత్‌నగర్ కబరస్తాన్‌లో స్థలం లేక ఇబ్బందులు
- బతికుండగానే స్థలం రిజర్వు చేసుకోవాల్సిందే..



రహ్మత్‌నగర్ కబరస్తాన్‌లో సమాధులు

**బోరబండ, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రహ్మత్‌నగర్ డివిజన్ హెచ్.ఎఫ్.నగర్, సంజయ్‌నగర్ మధ్యన ఉన్న ముస్లింల కబరస్తాన్ నిండిపోవడం వల్ల అంత్యక్రియలకు ఇబ్బందులు తప్పడం లేదు. రహ్మత్‌నగర్ మరుభూమిలో స్థలం లేక ఒకే గుంతలో రెండు మూడు ఖననాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

- రహ్మత్‌నగర్, యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ, జవహర్‌నగర్, శ్రీరామ్‌నగర్, ఎర్రగడ్డ, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలకు చెందిన దాదాపు 8లక్షల మందికి రహ్మత్‌నగర్ కబరస్తాన్ అందుబాటులో ఉంది. ఈ కబరస్తాన్‌కు ఆరు దశాబ్దాల క్రితం దాదాపు మూడున్నర ఎకరాల స్థలం కేటాయించారు. ఆ స్థలమంతా మృతదేహాల ఖననంతో నిండిపోయింది. ప్రహరీలను అనుకునేంత వరకు అంత్యక్రియలు కొనసాగుతున్నాయి. దీంతో ఈ కబరస్తాన్‌లో అంత్యక్రియల కోసం స్థలాన్ని ముందుగానే రిజర్వు చేసుకోవాల్సిందే. ఇప్పటికే వివిధ ప్రాంతాల వారు కబరస్తాన్‌లో చోటు కోసం కొంత రుసుము చెల్లించి రిజర్వు చేసుకున్నారు.



కబరస్తాన్‌కు స్థలం కేటాయించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ ఏఐసీసీ కో ఆర్డినేటర్ నోమాన్ మహ్మద్‌కు వినతిపత్రం ఇస్తున్న జూబ్లీహిల్స్ యువజన సంఘం ప్రతినిధులు




కబరస్తాన్‌లో చోటు లేదని సూచించే బోర్డు

- ముస్లింల అంత్యక్రియల కోసం అదనంగా స్థలం కేటాయించాలని జూబ్లీహిల్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో తరచూ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రహ్మత్‌నగర్ కబరస్తాన్‌ను శుక్రవారం సందర్శించిన ఏఐ సీసీ కో-ఆర్డినేటర్ నోమాన్ మహ్మద్‌కు యువజన సంఘం ప్రతినిధులు వినతిపత్రం ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి త్వరలోనే కబరస్తాన్‌కు అదనంగా స్థలం కేటాయించేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

### అదనంగా స్థలం కేటాయించాలి



రహ్మత్‌నగర్ కబరస్తాన్‌లో మృతదేహాలను ఖననం చేసేందుకు స్థలం చాలడం లేదు. 60 ఏళ్ల క్రితం కేటాయించిన స్థలం దాదాపు నిండిపోయింది. తమ బంధుమిత్రుల అంత్యక్రియల కోసం వచ్చే వారితో నిత్యం తగాదా జరుగుతుంది. ప్రభుత్వం రహ్మత్‌నగర్ కబరస్తాన్ కోసం అదనంగా స్థలం కేటాయించాలి.

**- అబ్దుల్ మన్నాన్, రహ్మత్‌నగర్ కబరస్తాన్ కమిటీ ఉపాధ్యక్షుడు**

### జాగా లేక పరేషాన్ అవుతున్నాం



కబరస్తాన్‌లో ఖననాలు చేసేందుకు జాగా లేక పరేషాన్ అవుతున్నాం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని దాదాపు సగం ప్రాంతాలకు చెందిన ముస్లింలకు ఈ కబరస్తాన్ అందుబాటులో ఉంది.

**- ఎం.డి.ఖలీక్, స్థానికుడు**



రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కల్యాణంలో పాల్గొన్న శ్రీగణేష్

## వైభవంగా రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం

**సికింద్రాబాద్, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** కంటోన్మెంట్ అన్నానగర్‌లోని రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో గౌడసంఘం ఆధ్వర్యంలో మంగళవారం అమ్మవారి కల్యాణం వైభవంగా జరిగింది. కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ ఆలయాన్ని దర్శించుకుని, అమ్మవారికి పూజలు జరిపారు. ఎంతో మహిమ కలిగిన రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడం, అమ్మవారి కల్యాణంలో పాల్గొనడం తన అదృష్టమని ఆయన అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పీసీసీ కార్యదర్శి ఎస్.రాజేష్‌యాదవ్, మహేష్, రతన్ యాదవ్, ఆదిత్య యాదవ్, శ్రీశైలంగౌడ్, కుమార్‌గౌడ్, కుమారస్వామి యాదవ్, నర్సింహులు గౌడ్, రామచందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయవాది ఉదయ్ సాగర్

## మహాకాళి ఆలయానికి పెరుగుతున్న భక్తుల రద్దీ

**సికింద్రాబాద్, జూలై 1(ఆంధ్రజ్యోతి):** ఆషాఢ బోనాల జాతర ఘటోత్సవం ప్రారంభం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. జాతర సమీపిస్తుండడంతో లష్కర్‌తోపాటు జంట నగరాలు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. మంగళవారం సుప్రీంకోర్టు న్యాయవాది ఉదయ్ సాగర్ ఆలయానికి విచ్చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అందరినీ చల్లగా చూసే అమ్మ దయ వల్ల అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని విశ్వసిస్తుంటానని ఆయన అన్నారు.

### ఘనంగా ఘటం ఊరేగింపు

మంగళవారం కూడా లష్కర్ వీధుల్లో మహాకాళి అమ్మవారి ఘటం ఊరేగింపు జరిగింది. ఉదయం 9 గంటలకు ఆలయం నుంచి ప్రారంభమైన ఘటం కళాసిగూడ ప్రాంతంలో తిరుగుతూ రాత్రి ఆలయాన్ని చేరుకుంది. దారి పొడవునా భక్తులు ఘటానికి స్వాగతం పలికి, పూజలు చేశారు.

## మహిళ అదృశ్యం



మౌనిక (ఫైల్)

**బౌద్ధనగర్, జూలై 1(ఆంధ్రజ్యోతి):** భర్తతో గొడవపడిన ఓ భార్య ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీత తెలిపిన వివరాల ప్రకారం వారాసిగూడ అంబర్ నగర్‌లో నివశించే పరమేశ్, మౌనిక(31) భార్యాభర్తలు. వీరిద్దరి మధ్య గత వారంరోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం వారు మరోసారి గొడవపడ్డారు. దీంతో మనస్థాపానానికి గురైన మౌనిక మంగళవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం భర్త పలుచోట్ల గాలించిన ఫలితం లేదు. దీంతో భర్త పరమేశ్ తన భార్య కనిపించటం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గాంధీ ఆస్పత్రిలో రోగి సహాయకుడు అదృశ్యం



పోతుల రవి (ఫైల్)

**బౌద్ధనగర్, జూలై 1(ఆంధ్రజ్యోతి):** గాంధీ ఆస్పత్రిలో రోగి సహాయకుడు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా ఘనాపూర్ గ్రామానికి చెందిన సరస్వతి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుండటంతో కుమారుడు పోతుల రవి(32) జూన్ 25న బంధువులతో కలిసి గాంధీ ఆస్పత్రిలో చేర్పించాడు. సరస్వతికి సహాయకుడి రవి ఉన్నాడు. జూన్ 30 తెల్లవారుజామున 4:30కు నిద్ర నుంచి మేల్కొన్న సరస్వతికి కుమారుడు కనిపించలేదు. అతడు ఫోన్ అక్కడే ఉండి వదిలివేసి వెళ్లాడు. దీంతో అన్న పోతుల నరేందర్ తన తమ్ముడు కనిపించటంలేదని సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో రవి కల్లు తాగే అలవాటు ఉందని పేర్కొన్నారు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### పాండురంగ విఠలేశ్వర వేంకటాద్రిస్వామి

# బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

### రేపటి నుంచి జూలై 7 వరకు నిర్వహణ

**రెజిమెంటల్‌బజార్, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజార్ శ్రీ పాండురంగ విఠలేశ్వర వేంకటాద్రి స్వామి ఆలయంలో కొలువైన పాండురంగ రాధా రుక్మిణిస్వామి భక్తుల కోర్కెలు తీర్చే మహిమాన్వితుడిగా పూజలందుకుంటున్నారు. ఆలయంలో ఉన్న ఉగ్రనరసింహస్వామి సుదర్శన చక్రానికి ఓ ప్రత్యేకత ఉంది. ఉద్యోగ సమస్యలు ఉన్న వారు ఇక్కడికి వచ్చి మొక్కుకుంటే తప్పక తీరుతాయని భక్తుల విశ్వాసం. దీంతో ఇక్కడికి స్థానిక భక్తులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఆలయ సందర్శనకు వస్తుంటారు.



సుదర్శన చక్రం

### ఆలయానికి వంద సంవత్సరాల చరిత్ర

మద్రాస్‌కు చెందిన తమిళీలు, సికింద్రాబాద్‌లో రైల్వేలో ఉద్యోగాలు చేస్తున్నవారు ఆలయ నిర్మాణం చేశారు. పండరిపురం నుంచి స్వామివారి విగ్రహన్ని చేతుల మీదుగా తీసుకొచ్చి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ఠించారు. నగరంలో ఎక్కడ లేని విధంగా ఉగ్ర నరసింహస్వామి మూల విరాట్ ప్రతిష్ఠించిన ప్రత్యేక ఆలయం. అప్పటి నుంచి 70 సంవత్సరాలు మద్రాస్‌కు చెందిన వైష్ణవులు ఆలయ బాధ్యతలు నిర్వహించారు. తర్వాత దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకొని అభివృద్ధి చేసింది. ఈ ఆలయంలో పాండురంగ రాధా రుక్మిణి, ఉగ్ర నరసింహస్వామి సుదర్శన చక్రం, హనుమంతుడి ఆలయాలు ఉన్నాయి. ప్రతి ఏటా తొలి ఏకాదశి, బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు.




ఆలయ ముఖ ద్వారం

### వైకుంఠ ద్వారం ఏర్పాటు చేయిస్తా



2011-2016లో చైర్మన్‌గా ఉన్నప్పుడు ఆలయ అభివృద్ధి కృషి చేశాం. మరలా రెండోసారి చైర్మన్‌గా అవకాశం వచ్చింది. ఈసారి ఆలయం పక్కన ఖాళీగా ఉన్న భవనాన్ని నిబంధనల ప్రకారం అద్దెకు ఇచ్చి ఆలయానికి ఆదాయం వచ్చేలా చేస్తాం. వైకుంఠ ద్వారం నిర్మిస్తాం. *- అల్లాడి గౌరీశంకర్, ఆలయ చైర్మన్*

### భక్తులకు సదుపాయాలు

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఏకాదశి, బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయి. భక్తులు ఇబ్బందులు పడకుండా స్వామివారి దర్శనం అయ్యేలా క్యూలైన్లు, ప్రసాదం పంపిణీ, ఇతర సదుపాయాల పనులు జరుగుతున్నాయి. *- సత్యనారాయణ, ఈవో*



ఆలయంలో కొలువైన మూలవిరాట్

## పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- **ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**పంజాగుట్ట, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ జనసమితి (టీజేఎస్) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ గవర్నమెంట్ విమెన్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్ ఆర్.ఉమాదేవి అధ్యక్షతన సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆయనతోపాటు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, జాతీయ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జయభారతి, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ సుధాకర్, వివిధ సంఘాల నాయకులు రాజేందర్ బాబు, పుల్లయ్య, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు మాట్లాడారు. పెన్షనర్లకు తన మద్దతు ఉంటుందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తాను కూడా పెన్షనర్‌ను అని, ఇందులో భాగస్వామ్యం అవుతానని అన్నారు. తాను ఉపాధ్యాయుడిగా వీఆర్ఎస్ తీసుకున్నానని ఇప్పటి వరకూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఒక్క నెల పెన్షన్ మాత్రమే అందుకున్నానని తెలిపారు. యూనియన్‌లు పోరాటం చేయాలని, ఒక పార్టీకి, ప్రభుత్వానికి అనుబంధంగా ఉండొద్దన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందేలా హెల్త్ కార్డులు ఇవ్వాలని, డీఏ ఇవ్వాలని, మహిళా పెన్షనర్స్ సంఘం నాయకులకు ఈహెచ్ఎస్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని ఆర్.ఉమాదేవి డిమాండ్ చేశారు. సమావేశంలో పెన్షనర్ల జాతీయ, రాష్ట్ర సంఘాల నేతలు పాల్గొని మద్దతు తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జాతీయస్థాయి పోరాటం చేసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. అసోసియేషన్ నాయకులు కె. ధనలక్ష్మి, ఎస్.ఎం.ఎల్ నాగమాంబ, నాగమణి రెడ్డి, భాగ్యలక్ష్మి, జి.లక్ష్మీ, డి.వరూధిని, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

**బోయినపల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి) :** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం యూసుఫ్ గూడకు చెందిన యూసుఫ్, చాంద్ అనే వ్యక్తులు పలు ప్రాంతాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి అమ్ముతుంటారని, మంగళవారం తెల్లవారుజామున టాటా ఏస్ వాహనంలో యూసుఫ్ అక్రమ రేషన్ బియ్యాన్ని బోరబండ నుంచి సికింద్రాబాద్‌కు తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు బోయినపల్లి చౌరాస్తాలో తనిఖీలు చేస్తుండగా నిందితుడు పట్టుబడినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ మేరకు నిందితుని నుంచి 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాంగ్రెస్ సికింద్రాబాద్ అసెంబ్లీ మహిళా జాయింట్ కన్వీనర్‌గా సన్నపు ఉమ



**అడ్డగుట్ట, జూలై 1(ఆంధ్రజ్యోతి) :** సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సికింద్రాబాద్ అసెంబ్లీ మహిళా జాయింట్ కన్వీనర్‌గా సన్నపు ఉమను జిల్లా చైర్మన్ సాయి మధుకర్ నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తామని, ఈ పదవి అప్పగించిన చైర్మన్ సాయి మధుకర్, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గాంధీ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న తెలంగాణ వడ్డెర ఓబన్న చైతన్య సమితి సభ్యులు

**అడ్డగుట్ట, జులై 1 (ఆంధ్రజ్యోతి) :** వైద్యుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ వడ్డెర ఓబన్న చైతన్య సమితి అధ్యక్షుడు గోగుల స్వామి ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్‌ను పంపిణీ చేశారు. అనంతరం సూపరింటెండెంట్‌తో పాటు ఆర్ఎంఓల బృందానికి సన్మానం చేశారు. కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ కులాల సమితి అధ్యక్షుడు దుర్గారావు, కీర్తి, యుగేందర్, పసుపులేటి కర్నాకర్, సంఘ వీరప్ప, బోరద ప్రవీణ్, చేర్యాల రాకేష్, వీరభోగ వసంత రాములు, మురహరి, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్ అరెస్టు

**అడ్డగుట్ట, జూన్ 1(ఆంధ్రజ్యోతి) :** బస్సులో ప్రయాణం చేస్తున్న విశ్రాంతి ఉద్యోగి బంగారు గొలుసును అపహరించిన ఓ దొంగను గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించగా ఒకరు పరారీలో ఉన్న ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. క్రైమ్ సీఐ పెరం అభిలాష్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురంకు చెందిన నాగవెంకట ప్రసాద్ సోమవారం రాత్రి సికింద్రాబాద్ పార్యడైజ్ వద్ద శుభకార్యానికి వచ్చి తిరిగి పార్యడైజ్ వద్ద బస్సు ఎక్కాడు. సికింద్రాబాద్ మథర్ తెరిస్సా సమీపంలో తన మెడలో ఉన్న బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి తెంపుకుని పారిపోయాడు. వెంటనే బాధితుడు గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మథర్ థెరిస్సా వద్ద సీసీ ఫుటేజీలను పరిశీలించగా బస్సులో చైన్ స్నాచింగ్ జరిగినట్లు తెలుసుకున్నారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మల్లేపల్లి మాంగోగరోడి బస్తీకి చెందిన సునీల్(29)తో పాటు అరుణ్‌లు ఉన్నట్లు తెలిసింది. ఎట్టకేలకు సునీల్‌ను పోలీసులు పట్టుకున్నారు. పరారీలో ఉన్న అరుణ్ కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మెరుగైన వైద్యం కోసం వినతి

**బేగంపేట, జూలై 1 (ఆంధ్ర జ్యోతి):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం చేంగల్ గ్రామానికి చెందిన ప్యాట్ల సాయిబాబా(23) ఇటీవల సౌది అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రప్పించాలని ఆయన తల్లి ప్యాట్ల గంగు మంగళవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన సీఎం ప్రజావాణిలోని ప్రవాసి ప్రజావాణిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరిట వినతిపత్రం ఇచ్చారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు గంగు పేర్కొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి: వక్తలు




మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు వెంకటేష్

**రాంనగర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పలువురు వక్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ ఫసీయుద్దీన్, కె.యాదాల నేతృత్వంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను విడుదల చేయాలని, 2023 జనవరి 1 నుంచి రావాల్సిన 2వ పీఆర్‌సీని 51 శాతం ఫిట్‌మెంట్‌తో ప్రకటించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### కల్యాణోత్సవం



ఎల్లమ్మ కల్యాణోత్సవం సందర్భంగా అడ్డగుట్ట శాస్త్రినగర్ మహాకాళి దేవాలయంలో మారేడుపల్లి రెవెన్యూ అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రినగర్ మహాకాళి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

*- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి*



బల్కంపేట ఎల్లమ్మ కల్యాణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి పీపీ రవిశేఖర్‌రెడ్డి



బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో పాల్గొన్న ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి



బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి, బీజేపీ నాయకులు

# బల్కంపేట భక్తజన సంద్రం

### కన్నుల పండుగగా ఎల్లమ్మ కల్యాణం

**అమీర్‌పేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి):** రాష్ట్ర ప్రజల ఆరాధ్యదైవం బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం మంగళవారం కమనీయంగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో బల్కంపేట పురవీధులన్నీ జనసంద్రంగా మారాయి. వీరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేర్వేరు బారికేడ్లను ఏర్పాటు చేశారు. పోచమ్మ దర్శనానికి, ఎల్లమ్మ దర్శనానికి వెళ్లే వారికి ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేశారు. దీంతో గతంలో కంటే ఈసారి భక్తులు ఆనందోత్సవాల మధ్య దర్శించుకున్నారు. బల్కంపేట పరిసరాల్లో 100కి పైగా అన్నప్రసాద వితరణ కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదానం చేశారు. అలాగే స్థానికులు పులిహోర ప్యాకెట్లు, మంచినీటి ప్యాకెట్లను అందజేశారు. ఎల్లమ్మ తల్లికి జై అంటూ భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పసుపు బొట్టు బోనంతో క్యూలో నిలబడ్డారు. శివసత్తులు, ఒగ్గు కళాకారులు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసుకొని అమ్మవారి భక్తి సాగరంలో మునిగిపోయారు. శివసత్తులు చెర్న కోలలు చేతబూని అమ్మవారి పూనకంతో ఊగిపోయారు. మరోవైపు తెలంగాణ ఫేవరేట్ సంగీతం తీన్‌మార్ పాటల కోసం ప్రత్యేకంగా డీజేలను ఏర్పాటు చేసుకొని ధూం ధామ్ చేశారు.

### భారీ బందోబస్తు...

పోలీస్ శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. పంజాగుట్ట ఏసీపీ తిరుపతన్న, పశ్చిమ మండల జోన్ పరిధిలోని 12 పోలీస్‌స్టేషన్లకు చెందిన 14 మంది ఇన్‌స్పెక్టర్లు, 36 మంది ఎస్ఐలు, 4 ప్లాటూన్ల ఏఆర్ కానిస్టేబుళ్లు, 2 ప్లాటూన్ల మహిళా కానిస్టేబుళ్లు, 19 మంది హోంగార్డులు, మఫ్టీలో మహిళా పోలీసులు, షీ టీమ్‌తో పర్యవేక్షించారు. వీరికి తోడు రద్దీ ప్రాంతాలు, కళ్యాణ మండపం పరిసరాల్లో 16 ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి స్థానికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిత్యం వీటి ఫుటేజీలను పరిశీలిస్తూ భక్తుల రద్దీని గమనిస్తూ సంబంధిత ఏరియాలో పనిచేస్తున్న సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో ఎప్పటికప్పుడు భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం ప్రతీ చోట కనిపించింది.

### సైడ్‌లైట్స్..

- ఉదయం 4 గంటలకు ఆలయంలో అమ్మవారికి అర్చకులు తొలిపూజ నిర్వహించారు.
- ఉదయం 9.45 గంటలకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దంపతులు ఆలయానికి చేరుకున్నారు.
- నేలపైనే కూర్చొని కల్యాణాన్ని తిలకించిన మంత్రులు
- భక్తులతో నిండిపోయిన కల్యాణ ప్రాంగణం
- కల్యాణాన్ని వీక్షించేందుకు 4 ఎల్‌సీడీ స్క్రీన్‌లు, ఒక భారీ డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు
- భారీ సైజు డీజేలు ఏర్పాటు చేసి తీన్‌మార్ పాటలతో చిందులేసిన భక్త జనం
- పసుపు బండారుతో నిండా మునిగిన శివసత్తులు
- ఉదయం నుంచి రాత్రి వరకు లక్షల్లో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు
- ఆలయ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు
- ఎటుచూసినా అన్నదాన కేంద్రాలు. లక్షలాది మంది భక్తులకు సాయంత్రం వరకు మజ్జిగ, మంచినీరు, స్వీట్లు, భోజనం పంపిణీ.

### ఎల్లమ్మ దీవెనలతో రాష్ట్రం సుభిక్షం : తలసాని



బల్కంపేట ఎల్లమ్మ తల్లి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. ఎల్లమ్మ కల్యాణానికి విచ్చేసిన ఆయనకు ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు అమ్మవారి కల్యాణాన్ని ఆలయం లోపల నిర్వహించే వారని, దీంతో కొందరికి మాత్రమే కల్యాణం వీక్షించే అవకాశం ఉండేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆలయం ముందు భారీ రేకుల షెడ్లను నిర్మించి వీటి కింద కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషకుమారి, డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, కొలను బాల్ రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, లక్ష్మి, శ్రీలక్ష్మి, గోపీలాల్ చౌహాన్, కట్టా బలరాం, వనం శ్రీనివాస్, నారాయణరాజు, సురేందర్ తదతరులు పాల్గొన్నారు.



బొల్లారం సదర్‌బజార్‌లోని ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి కల్యాణ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. జీవి బాల్‌రాజ్, యోగిలు పాల్గొన్నారు.

*- తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి*



### నివాళి

వైద్యుల దినోత్సవం సందర్భంగా గాంధీ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ రాజకుమారి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బీసీ రాయ్‌ని స్మరిస్తూ వైద్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైద్యులు, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్, వైద్యులు రవి శేఖర్, ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి, కల్యాణ చక్రవర్తి, యోగి, మీనాక్షి, సరిత, భ్రమేశ్వర్, నాజిం, నవీన్, జాహ్నవి, రాజేశ్వరి, సునీల్, సుధీర్‌లు పాల్గొన్నారు.

*- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి*